# కనకదాసు జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తిరుపతయ్య..





**గద్వాల్ జిల్లా, ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్):**

సామాజిక తత్వవేత్తగా,స్వరకర్తగా భక్త కనకదాసు జయంతి పురస్కరించుకొని గద్వాల నియోజకవర్గం కేటిదొడ్డి మండలం సుల్తాన్ పురం,చింతలకుంట,కుచినెర్ల,గట్టు మండల పరిధిలోని ఆలూర్ గ్రామంలో కురువ సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ భర్త రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తిరుపతయ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి జయంతి శుభాకాంక్షలు తెలిపారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా భక్త కనకదాస తన కీర్తనలు, రచనలతో సమాజంలో అసమానతలపైనా, కుల వ్యవస్థపైనా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారన్నారు. సామాజిక రుగ్మతల నిర్మూలనకు కనకదాస చేసిన సేవలు శ్లాఘనీయమన్నారు. అటువంటి మహానీయుని జయంతిని పండుగగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.. కురువలు ఐక్యతతో కలిసి మెలిసి నిలవలని విద్య,రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు..వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లత్తిపురం వెంకట్రామిరెడ్డి,డి.ఆర్.శ్రీధర్, పాతపాలెం ఆనంద్ గౌడ్, ధరూర్ రవి,నందిన్నె రాఘవేంద్ర నందిన్నె వెంకటేశ్,శ్రీనివాస్ గౌడ్, బిల్డర్ రామకృష్ణ, చింతల కుంట గోవర్ధన్,వీరన్న గౌడ్ అయా గ్రామాల నాయకులు కురువ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు...

# కనకదాసు జయంతి వేడుకల్లో పాల్గొన్న, నడిగడ్డ హక్కుల పోరాట సమితి గొంగళ్ళ రంజిత్ కుమార్






**గద్వాల్, జిల్లా, ప్రతినిధి -రమేష్(శుభోదయం న్యూస్):**

జోగులాంబ గద్వాల జిల్లా: కర్ణాటక రాష్ట్రంలో పుట్టి గొప్ప భక్తుడిగా ఆధునిక కవి తత్వవేత్త సంగీత కారుడిగా,స్వరకర్తగా శ్రీ భక్త కనకదాసు ముద్ర వేసుకున్నారని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ అన్నారు. శ్రీ భక్త కనకదాసు జయంతి సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన భక్త కనకదాసు జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై కనకదాసు విగ్రహాలకు పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...**

కర్ణాటక రాష్ట్రంలోని బంకాపుర సమీపంలో బాడు గ్రామంలో బీరప్ప,బీచమ్మ దంపతులకు కురువ కుటుంబంలో జన్మించిన భక్త కనకదాసు శ్రీనివాస ఆచార్యులచే బోధించబడ్డాడని, ఆయన చిన్నతనంలోనే అతను తర్క వ్యాకరణ మరియు "మీ మాంసాలో" నిపుణుడయ్యాడని ఆయన సేవలను కొనియాడారు. శ్రీ భక్త కనకదాసు చిన్నతనం నుండే సంగీతంపై ఆసక్తి కనబరిచి ఆయన కీర్తనలు ఉగాభోగము మరియు కన్నడ భాషల్లో చేసిన రచనలు నేటికి ప్రసిద్ధి చెందాయని, ఆయన కవిత్వంతో పాటు సామాజిక సంస్కరణ ఉద్యమాలను కూడా నడిపించారని తెలిపారు. కుల వృక్ష మరియు సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని తెలిపారు. కర్ణాటకలో గొప్ప భక్తుడిగా ఆధునిక కవి తత్వవేత్త సంగీత కారుడు స్వరకర్తగా కర్ణాటక సంగీతం కోసం వివిధ భాషలలో కీర్తనలు రచించారని, ఇతర హరిదాసు మాదిరిగానే కీర్తనల్లో సాధారణ కన్నడ భాషను కూడా ఉపయోగించారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, గట్టు మండలం అధ్యక్షుడు బలరాం నాయుడు, మండల నాయకులు గోపాల్, అడివి ఆంజనేయులు, సుదర్శన్, వీరేష్,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బిక్షటన పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ను వెంటనే చెల్లించాలి

**జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్**

**అడ్డగూడూరు మండలం(శుభోదయం న్యూస్):**

విద్యార్థులకు ఓటు హక్కు లేదని నిర్లక్ష్యమా ..నేడు సాయంత్రం అడ్డగూడూరు మండల కేంద్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని, ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలలు నిరవధిక బందును పాటిస్తున్న ప్రభుత్వం స్పందించకుండా విజిలెన్స్ దాడులు చేస్తా అనటం సిగ్గుచేటని రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని నిరసిస్తూ అడ్డగూడూరు మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి పీజ్ బకాయిల కోసం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బిక్షాటన చేయడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ మాట్లాడుతూ,,,.రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయకుండా ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 8 వేల కోట్ల ఫీజు బకాయిల విడుదల చేయాలని లేని పక్షంలో విద్యార్థి లోకంతో మంత్రుల నివాసాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. విడుదలకు జాప్యం ఎందుకు జాప్యం చేస్తున్నారని,ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడంతోబడుగు, బలహీన,




వర్గాల విద్యార్థులు రోడ్డున పడే పరిస్థితి నెలకొందని జూబ్లీహిల్స్ లో మీరు ఓటు అడుక్కుంటుంటే అడ్డగూడూరులో విద్యార్థి బిక్షటన చేసే పరిస్థితి ఏర్పడిందని,ప్రభుత్వం స్పందించకుంటే విద్యార్థి గెరిల్లా యుద్ధాన్ని ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు చిప్పలపల్లి వంశీ కుమార్,బెల్లి శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు తరాల మధు సాయికుమార్ బన్నీ, సన్నీ, అఖిల్, లక్ష్మీ సాయి,ముకేష్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మెదక్ జిల్లా ప్రతినిధి - బాలా గౌడ్ (శుభోదయం న్యూస్):**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిగాయి ఈ సందర్భంగా కేక్ కట్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా మహేష్ రెడ్డి మాట్లాడుతూ పేదల పెన్నిధి పేదల కష్టసుఖాలు తెలుసుకొని నిన్ను కార్యక్రమాలు మహిళలను దృష్టిలో పెట్టుకొని ఉచిత బస్సు సౌకర్యం 500కే గ్యాస్ కలెక్షన్ ఇందిరమ్మ ఇండ్లు ఇంతకుముందు ఏ ప్రభుత్వం చేయలేని విధంగా ప్రజలకు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేసిన వ్యక్తి మన ప్రియతమ నాయకుడు అతికొద్ది కాలంలోనే ప్రజల మన్నలను పొందిన ప్రజా నాయకుడు ఎన్నో ఒడిదుడులను ఎదుర్కొని అంచలంచలుగా ఎదిగి తనదైన శైలిలో రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం శ్రమిస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ సుధాకర్ గౌడ్ సింగల్ విండో మాజీ డైరెక్టర్ కృష్ణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు నంబూరి సేట్ కాంగ్రెస్ పార్టీ వెల్దుర్తి పట్టణ అధ్యక్షులు హౌస్ల మల్లేశ్వరి చారి వెల్దుర్తి మాజీ సర్పంచ్ నాళ్ళ



చెరువు శేఖర్ గౌడ్ కుక్కునూరుమాజీ సర్పంచ్ తలారి మల్లేష్ గురుస్వామి పోతురాజు కుమార్ కిష్టయ్య షరీల పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదర్శ్ ఓల్డ్ ఏజ్ హెూమ్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మేడ్చల్ మల్కాజ్గిరి, జిల్లా రిపోర్టర్ జి నరహరి (శుభోదయం న్యూస్):**



తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆదర్శ ఓల్డ్ ఏజ్ హెూమ్ లో కేక్ కట్ చేసి భోజనాలు ఏర్పాటు చేసిన మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బి బ్లాక్ మహిళ ప్రెసిడెంట్ ఈగ శ్వేత రాజు ముదిరాజ్. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ముప్ప రామారావు ముప్పు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు మరియు ఆదర్శ ఓల్డ్ ఏజ్ హెూమ్ నిర్వాహకులు బాల్ రెడ్డి దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవరెడ్డి దిలీప్ గోవింద్ సింగ్ సులోచన మునిశ్వరి సైదా బాలమణి రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గీసుకొండలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు


**తెలంగాణ స్టేట్ బ్యూరో - రామారావు (శుభోదయం న్యూస్):**



గీసుకొండ మండలం లోని కొనయమాకుల గ్రామంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు యువ నాయకుడు యంగ్ డైనమిక్ లీడర్ గోదాసి చిన్న ఆధ్వర్యంలో ఏకశిలా లారీ యూనియన్ అడ్డాలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో గీసుకొండ సంగెం మండలం లారీ అసోసియేషన్ యూనియన్ నాయకులు హమాలి కార్మికుల సంఘాలు మరియు వరంగల్ జిల్లా ఫర్టిలైజర్ కాంట్రాక్టర్ బైరిశెట్టి నారాయణ, గోరేమియా, గోదాసి వీరేశం, నారాయణ, రాకేష్ సింగ్, రమేష్ పటేల్, వల్లభైన శ్రీనివాస్,గట్టికొప్పుల సంజు, బైకని శ్రీధర్, వివిధ సంఘాల నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయడం జరిగింది.

## రామాయంపేటలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**రామాయంపేట (శుభోదయం న్యూస్) :**



మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని మెదక్ చౌరస్తాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గద్దె వద్ద శనివారం నాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి అయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ఆయన నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ జన్మదినం పురస్కరించుకొని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఆయనను ఆ దేవుడు చల్లగా చూడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిపీసీసీ ప్రధాన కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు,దామరచెరువు మాజీ సర్పంచ్ పగడాల శివప్రసాద్,ఆర్.వెంకటాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బండారి మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యేనిశెట్టి అశోక్ గుప్తా,కోటి యుగేందర్ రావు,బైరం కుమార్,అల్లాడి వెంకటేష్,రేవల్లి వినయ్ సాగర్,కుమార్ సాగర్, మామిడి సిద్ధరాములు,సుంకోజి దామోదర్ చారి,బైరం శంకర్,బోట్ల బాబు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి ధర్మారం రఘుపతిగుట్టకు బీటీ రోడ్డు నిర్మాణానికి సీఎం వరం

**రామాయంపేట (శుభోదయం న్యూస్) :**



మెదక్ జిల్లా రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం రఘుపతిగుట్టకు గత 20 ఏళ్లుగా ఎదురుచూస్తున్న కల సాకారమైంది.తెలంగాణ ప్రజల ప్రజాహిత నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి ఆప్యాయ దృష్టితో గ్రామ అభివృద్ధి దిశగా అయన ఆదేశాల మేరకు రూ.2 కోట్ల 60 లక్షల రూపాయల వ్యయంతో బీటీ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయి.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రామ ప్రజలు,ప్రజాప్రతినిధులు,అధికారులు కలిసి రహదారి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు.అధికారులు సర్వే చేస్తూ బీటీ రోడ్డు పరిశీలన చేసి త్వరలో పనులు ప్రారంభమవుతాయన్నారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఇది మాకు దశాబ్దాల కల మా గ్రామ అభివృద్ధి వైపు సీఎం దృష్టి నిలవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అయనకు గ్రామ ప్రజలు మరియు స్థానిక యువత,మహిళా సంఘాలు,రైతు ప్రతినిధులు సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

